511098601

# ప్రబోధ 20

సూక్ష్మమైనట్టి మనసున సూక్ష్మమగుచు
మేటి వస్త్రమునందున మేటి అగుచు
అంతటను సర్వసాక్షియై అలరునట్టి
ఆత్మయె మనిషి మనిషియె ఆత్మయగును.

దైవం మానుషరూపేణ. జంతూనాం నరజన్మ దుర్లభం. ఈ మానవత్వమునకు యింతటి ప్రశస్తి, యింతటి విశిష్టత యేర్పడుటలో వుండుటకు కారణమేమిటి? దైవం మానుషరూపేణ. దైవమే మనుష్యాకారమును ధరించి, వరించి తరింపజేసే నిమిత్తమై యీ జగత్తునందు ఆవిర్భవించింది.

కేవలము స్థూలరూపమే మానవుడని భావించరాదు. లోపల నున్న సూక్ష్మశరీరమైన మనస్సునకు యీ స్థూల శరీరము పైన కప్పిన కవచము వంటిది ఈ స్థూల శరీరము, సూక్ష్మ శరీరము యీ రెండింటిని అధిగమించిన ఒక కారణ శరీరము కూడను వున్నది. ఈ కారణ శరీరమును కూడను అధిగమించిన మహాకారణ శరీరము కూడను వున్నది. ఈ తనువు యీ చతుష్టయ సమ్మిళితమైన స్వరూపమే మానవుడు. ఇట్టి సత్యమును గుర్తించుకొనలేక మానవుడు యీ పాంచ భౌతికమైన శరీరమే సత్యముని, నిత్యమని భావించి దానిని నిలబెట్టుకొనే నిమిత్తమై అనేక శ్రమలకు గురియగుచున్నాడు. నలుగురు అంధులు గజాకారమును గ్రహించగోరి ఒకరు గజము యొక్క కడుపును స్పృశించి గజమనగా ఒక గోడయని నిర్ణయము చేసుకున్నాడు. మరొకడు యీ గజము యొక్క కర్ణములు స్పృశించి గజమనగా కేవలము ఒక చేట వంటిది అని విశ్వసించాడు. మూడవవాడు తనరొక్క కాలు స్పృశించి ఒక స్తంభము వంటిది యీ గజము అని నిర్ణయము చేసుకున్నాడు. నాల్గవవాడు యీ గజము యొక్క తోకను బట్టి చూచి యిది కేవలము చీపురు వంటిది యీ elephant అనుకున్నాడు. అదే విధముగనే మానవుడు తాం భిన్నభిన్నమైన భాగములు దేహమనే మనిషిగా విశ్వసించి, యీ దేహాకారమును, మనుష్యాకారముగా భావించి తన యొక్క సత్యస్వరూపాన్ని విస్మరిస్తూ వస్తున్నాడు. వీరు కేవలము జ్ఞానాంధులనే చెప్పవచ్చును.

మరికొంత మంది మనిషి అనగా మనసే కనుక యీ సూక్ష్మమైన సంకల్పములతో కూడిన వికల్పకాత్మకమైన యీ మనసు యొక్క ఆకారమే మనిషి అని విశ్వ

సిస్తూ వచ్చారు. ఏ కొంత మంది మాత్రమో అంతఃకరణ తత్త్వమును గుర్తించి వాసనా స్వరూపమైన యీ కారణ దేహమే మానవుడని తలుస్తూ వచ్చారు. ఏ కోటికొక్కరో నిజముగా ఆత్మస్వరూపమైన మహాకారణ తత్త్వమే మనుష్యుడు అనే సత్యాన్ని గుర్తిస్తూ వచ్చారు. విజ్ఞాన దృష్టితో పరిశీలన చేసినప్పుడు కప్పబడిన యీ మూడు దేహముల వదలిపెట్టి, త్యజించి, దూరము చేసి ఏ మహాకారణమైన ఆత్మతత్త్వమును గుర్తించునో వాడే ధన్యుడు. వాడే పుణ్యుడు. కనుక స్థూలదేహమైన యీ పాంచభౌతికమైన దేహము కేవలము ఒక తొడుగు వంటిది మాత్రమే. ఇది దేహములో నాల్గవ భాగము వంటిది. సర్వజ్ఞత్వమైన, సర్వశక్తిమయమైన, సర్వవ్యాపకమైన యీ మనస్సు యొక్క తత్త్వము సంకల్పములతో కూడటం చేత యిది అర్థదేహము వంటిది మాత్రమే. వాసనా స్వరూపమైన అంతఃకరణ తత్త్వము యిది మూడవ భాగము వంటిది. నిత్యసత్యమైన ఆత్మతత్త్వమే పూర్ణమైన మానవత్వముతో కూడినది. దీనినే పురుషసూక్తము సహస్రశీర్షా పురుషః సహస్రాక్ష సహస్రపాత్. వేయి శిరస్సులు కలిగినది వేయి నేత్రములతో కూడినది, వేయి పాదములతో కూడినది. ఏతావాతా అన్ని పాదములు, అన్ని శీర్షములు, అన్ని నేత్రములు కూడను పరమాత్మని యొక్క ప్రతిబింబములే అని స్పష్టము గావిస్తుంది.

భక్తి వశః పురః. అనగా భక్తికి వశమైనదే యీ పురమనే దేహము. ఈ మధ్యనున్న మనస్సు యొక్క తత్త్వమును మనము ప్రధానముగా గుర్తించవలసిన విషయము. మనస్సనగా మధ్యమ ఉద్యోగము వంటిది. ఇతను ప్రమోషనుతో పైన పోగలడు. ఉన్నత స్థాయికి పోగలడు. కొన్ని దోషముల ద్వారా Reversion అనగా తక్కువ స్థాయికి కూడ పోగలడు. కనుక యీ మనస్సు యొక్క తత్త్వము వున్నత స్థాయికి చేరవలెనన్న, అధోస్థాయికి దిగజారవలెనన్న మన యొక్క సంకల్ప వికల్పములే ప్రధానమైన కారణములు. కనుకనే మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః అన్నారు. మనస్సునకు రెండు విధములైన తత్త్వము లున్నవి. ఇవియే విక్షేప లయములని.

విక్షేపమనగా బాహ్యసంబంధమైన వృత్తికి చేరినది. ఇది ప్రవృత్తి మార్గముతో కూడినది. జగత్కారణమైన యీ బాహ్యదృష్టి యందు మాత్రమే యీ విక్షేపమనేది వుంటూ వుంటుంది. బాహ్యజగత్తునందు స్థిరత్వముతో కూడిన మనస్సు యెక్కడా కానరాదు. ఇది నిరంతరము చంచలముగానే వుంటూ వుంటాది. దీనినే విక్షేపమన్నారు. కదలిక కలిగినది, చంచలమైనది, అస్థిరమైనది విక్షేపము. ఇది కేవలము స్థూలమైన ప్రాకృతమైన జగత్తునకు సంబంధించినది. ఇక లయమనగా యిది పూర్తి శూన్యస్థితిలో వుండేది. శూన్యస్థితి అనగా యిది నిద్రావస్థ యందుండేది. నిద్రావస్థయందు మనస్సు యొక్క తత్త్వము

సంకల్పము యొక్క చేతక యే మాత్రము కూడను కనుపించదు. ఈ సంకల్ప వికల్పములు స్తంభించి వుంటాయి. కేవలము అజ్ఞానస్థితిలో అంధకారమై వుంటుంటాయి. విక్షేపము జాగ్రదవస్థలయము నిద్రావస్థ. ఈ రెండింటిని అనుసరించుటచే మానవుడు బంధితుడే అవుతున్నాడు గాని యిది మోక్షకరము కాలేదు. ఇది దినదినమునకును తాను కట్టుబడి పోతున్నాడు. దీనికి మధ్యమార్గమైనదే ఏకాగ్రత. చంచలత్వమును, శూన్యత్వమును త్యజించి ఏకాగ్రత తత్వముతో కొంతవరకు సాధనలు సలిపినప్పుడే యీ నిత్యసత్యమైన ఆత్మతత్వము గుర్తించుటకు వీలవుతుంది.

జంతూనాం నరజన్మ దుర్లభం. సృష్టించిన ప్రాణికోటిలో మానవుడు ఉత్తముడు, ఉత్కృష్టుడైన వాడు. లోకములో ఉన్నత స్థాయి వుద్యోగము నందున్న వ్యక్తికి బాధ్యతలు కూడను అధికముగానే వుంటాయి. అదేవిధముగనే యీ ప్రాణికోటిలో మానవుడు ఉన్నత స్థాయిలో, ఉత్కృష్టమైన స్థితిలో వుండిన వాడు కనుక యితనికే అనేక విధములైన బాధ్యతలు కూడ వుంటుంటాయి. ఈ బాధ్యతలు ఏమిటి? మొదటిది పాపము రెండవది శాసనము, మూడవది శాస్త్రము, నాల్గవది మానవుడు వూహించలేనిది, శాపము. పాపము, శాసనము, శాస్త్రము, శాపము యీ నాల్గింటికి బద్ధుడై వుంటున్నాడు మానవుడు.

ఇక్కడ పాపము. పాపము మానవునికి మాత్రమే యెందుకు కలదు మిగిలిన జీవకోటికి యెందుకు లేదు. ఏది మంచిది, ఏది చెడ్డది. ఏది పుణ్యము, ఏది పాపము అని తెలుసుకొనే విచక్షణా జ్ఞానము ఒక్క మానవునికే వున్నది. విచక్షణా జ్ఞానము కలిగిన యీ మానవునకు యీ విధమైన పాపములు వెంటాడుతూ వుంటాయి. పాపమనగా యేమిటి? ఇది చెడ్డదని తెలిసియు అది చేయుటయే పాపము. ఇది దోషము అని చేసే పనికి పాపము అని. నిత్యానిత్య విషయ పరిశీలన వుండి కూడను వాడు కేవలము అహంకారము చేతనో లేక అసూయ చేతనో దానిని ఆచరించే క్రియలకంతా పాపమనే పేరు. అయితే యీ పాపము మనుష్యులయందే. బాలురకు, జ్ఞానులకు, పిచ్చివారలకు యీ పాపములేవీ అంటవు. కారణమేమనగా యీ పిల్లలు పిచ్చివారికి నిత్యానిత్య విషయ పరిశీలనా శక్తి వుండదు. వీరు కేవలము అమాయకత్వము చేతను అజ్ఞానము చేతను కూడి వుంటారు. అజ్ఞానము, అమాయకత్వముతో కూడిన మనస్సులను యేమాత్రము పాపము అంటదు. ఇంక జ్ఞానికి యితనికి పాపము, పుణ్యము లనేవి సమత్వముగా వుంటాయి. తనను కావలసినదిగాని, తనదనేది కాని, మమత్వమనేదిగాని అతనికి వుండక పోవటం చేతనే యిది, అద్వైత దర్శనం జ్ఞానం, సమత్వముతో కూడిన మనస్సు కలిగినవాడు కనుక యీ జ్ఞానికి యీ పాపము లేమాత్రము అంటవు. స్వార్థ స్వప్రయోజనములు యీ జ్ఞానియం

511098604

డు యేమాత్రము కనిపించవు. ఏది చేసినా, యేది చూసినా, ఏది చెప్పినా, ఏది సంకల్పించినప్పటికి యిది లోక కళ్యాణ నిమిత్తమై కనుక యీ జ్ఞానికి కూడను పాపములు అంటవు. మధ్యస్థాయి యందున్న మానవునికే దేహ భ్రాంతి వున్న మానవునికే యీ మనస్సును విచ్చల విడిగా విడచిన మానవునికే యీ పాపములు వెన్నాడు తుంటాయి. మనస్సును స్వేచ్ఛా విహారము సలిపే యీ మానవునకే యీ ప్రపంచము. ప్రపంచములో వుండినంత వరకు సుఖ దుఃఖములు, లాభ నష్టములు తప్పవు. కనుక మానవుడు పాపములచే కూడినవాడు. కనుక యితను నిత్యానిత్య విషయ పరిశీలన చేసి యేది మంచిది, ఏది చెడ్డది, ఏది చేయ తగినది, ఏది చేయతగనిది అనే విషయాన్ని విచక్షణా జ్ఞానముతో చేసినప్పుడు యీ పాపము లతనిని యే మాత్రము అంటవు.

ఇంక శాసనము. ప్రపంచము లోపల కొన్ని విధములైన న్యాయస్థానములు, న్యాయాధిపతులు వుంటున్నారు. ఇక్కడ దోషములు చేసినవారిని, హింసకు, క్రూర కర్మలకు పాల్పడిన వారిని హింసించే స్థానములే యీ ధర్మ స్థానములు. అన్యాయ, అక్రమ అనాచార, అసత్యములలో ప్రవేశించిన మానవునకు కొన్ని విధములైన శిక్షలు విధిస్తున్నాయి. ఈ న్యాయ స్థానములు మానవుల నిమిత్తమై మాత్రమే గాని పశు పక్ష్య మృగాదుల నిమిత్తమై ఏర్పడినవి కాదు. ఒక చిన్న ఉదాహరణము. పశువులో, పందులో ప్రవేశించి, పంటను ధ్వంసము చేసి అనేక నష్టములు కలిగిస్తాయి. పంటను నాశనము చేసినవని, పంట పరిహార నిమిత్తమై తాము చెల్లించవలెనని పశువులను పందులను శాసించవు. తప్పనిసరిగా వాటిని శిక్షించ వలసి వస్తే యీ పశువులకు, మృగములకు, పందులకు, అధిపతి యైన మానవునకే పరిహారము, శిక్ష యిస్తారు గాని యీ జంతువులకు పరిహారము, శిక్షయివ్వటానికి యే మాత్రము అధికారము లేదు. కనుక యీ శాసనము, న్యాయస్థానములు మానవుల నిమిత్తమే గాని, పశు పక్ష్యాదుల నిమిత్తము కాదని గుర్తించటము అత్యవసరము. నిత్యజీవితములో ప్రతి గృహమందును జరిగేవే. కుక్కలు యిండ్లలో ప్రవేశించి కుండలనంతా పగుల గొట్టి అందులో వున్న పదార్థములు భుజించి స్వేచ్ఛగా బయటకు వస్తుంటాయి. ఈ కుక్కలు, ఆ కుండల యొక్క పరిహారము, తిండి యొక్క పరిహారము చెల్లించవలెనని యే న్యాయస్థానమైనా విధించుచున్నదా. అదే మానవుడు పంటను ధ్వంసము చేసినా వంటను ధ్వంసము చేసినా, కుండలను ధ్వంసము చేసినా యితనిని దాని యొక్క పరిహారము చెల్లించవలెనని న్యాయాధిపతులు తీర్పు చెప్పుతూ వుంటారు. ఏతావాతా శాసనములన్నియు కూడను కేవలము మానవుల నిమిత్తమై ఏర్పడినవే గాని పశు పక్ష్యాదుల నిమిత్తము కాదని మానవుడు గుర్తించుకున్నప్పుడు యీ యొక్క ప్రక్రియలను సక్రమమైన

511098605

రీతిగా అనుభవించటానికి వీలవుతుంది.

ఇంక మూడవది శాస్త్రము. ఇవి బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ సన్యాస యీ చతుర్విధ ఆశ్రమములు కలిగిన మానవుడు యేరీతిగా ప్రవర్తించాలి ఏఏ కార్యకలాపములు ఎందు యే రీతిగా తాన తన యొక్క కర్తవ్యాన్ని నిర్వర్తించాలి అనే శాసనాన్ని లిఖించినవి. ఇంతే కాకుండా జాతకర్మ, నామకరణ, వివాహ మహోత్సవాది కార్యము లందు కూడను మానవుడు ఆచరించవలసినవి అనగా యిందులో విహిత కర్మలు, నిషిద్ధ కర్మలు అనే దానిని శాసిస్తూ వచ్చాయి. లోక కళ్యాణ నిమిత్తమై మానవుని యొక్క పవిత్రమైన జీవిత సంస్కరణ నిమిత్తమై ఆచరించే యజ్ఞయాగాది క్రతువులు కూడను యీ శాస్త్రముతో సంబంధించినవి. కళ్యాణ సమయమందు వధువు వరుడు యివ్వవలసిన ప్రమాణములు, వధువు వరునకు యివ్వవలసిన ప్రమాణములు అన్నీ కూడను చక్కగా శాసించినప్పుడే యీ గృహస్థ ధర్మము చక్కగా నిత్యకళ్యాణ పచ్చతోరణములతో కిలకిల లాడుతూ కలకల నవ్వుతూ వుంటుంది. ఇట్టి ప్రమాణములన్నియు కూడను యిట్టి వాగ్దానములన్నియు కేవలము యీనాడు తాత్కాలికముగానే జరుగుచున్నవి గాని, తమ హృదయమునందు హత్తుకుని పోయిన ప్రమాణములుగా తాము విశ్వసించటము లేదు. కనుకనే మానవుడు గృహస్థ ధర్మములో యనేకమైన కష్టములకు దుఃఖములకు, నష్టములకు గురై పోతున్నాడు. అగ్ని సాక్షిగా, హృదయ సాక్షిగా ఆచరించిన వాగ్దానములను ప్రాణ సమానములుగా చూచుకొని ప్రవర్తించినప్పుడే పవిత్రమైన ఫలితము కూడను మనకు లభిస్తుంది

జిహ్వేరసజ్ఞే మధుర ప్రియత్వమ్ సత్యమ్ హితమ్ త్వాపరమం వదామి
ఆవర్ణయేకా మధురాక్షరాణి గోవింద దామోదర మాధవేతి.

అనగా కన్నులు రెండు వుంటున్నవి. రెండు పదార్థములు చూడవచ్చు మానవుడు. రెండు చెవులుంటున్నవి. మంచి చెడ్డ రెండింటిని వినవచ్చును. కానీ నాలుక ఒకటే వున్నది. ఒకే మాటపై నిలవాలి. చెప్పిన మాటకు విరుద్ధముగా నడచినప్పుడు యిది రెండు నాలుకలు కలిగిన విషపురుగు వంటి వారుగా తయారవుతారు. కనుక మానవుడు ఏకమాటగా వుండినప్పుడే తనయొక్క జీవితములో ఐకమత్యమనేది గాని ఏకత్వమనేది గాని దివ్యత్వానికి గాని పోవటానికి అవకాశము వుంటుంది.

సత్యం వద, ధర్మం చర అని భారతీయ సంస్కృతియందు వుండిన పవిత్రమైన సూత్రములు. సత్యమును చెప్పాలి. ధర్మమును చెయ్యాలి. కనుకనే సత్యము ఒక్కటే గాని రెండు కాదు. Truth is one not two. ఏకమేవ అద్వితీయం బ్రహ్మ

511098606

అనే తర్కములో కూడను యీ సత్యాన్నే ప్రకటిస్తూ వచ్చింది. ఆ సత్య స్వరూపమే దైవమనేది. Truth is GOD అన్నారు. కనుక యిట్టి సత్యాన్ని సక్రమముగా నడచుకొనప్పుడు యీ విధమైన శాస్త్రము మానవుని అనేక విధములుగా శిక్షిస్తుంది.

నాలుక చేసే పాపములు నాలుగు వుంటున్నాయి. ఒకటి అసత్యము చెప్పుటం, రెండవది పరులను దూషించటము. మూడవది హాస్యాస్పదము చేయటము. నాల్గవది అధిక భాషను అనగా ఎక్కువగా మాట్లాడటము. ఈ నాల్గింటి వల్లనాలుక అనేక విధములైన పాపములను గురౌతున్నది. మనము అన్నింటి యందు సత్యమును సాధ్యమైనంత వరకును ప్రవేశ పెట్టి సత్య వాక్పరిపాలన గావించటానికి తగిన కృషి చెయ్యాలి యీనాటి విద్యార్థులు. కానీ యీనాటి ఆధునిక యువకుల యందు పొద్దున్న ఒక మాట, మధ్యాహ్నము ఒక మాట, రాత్రికి యింకొక మాట. సతతం యోగినః అనిది భగవద్గీత. నిరంతరము సత్యయోగములో మన జీవితము అంకితము గావించాలి. కానీ మనము ఆ విధముగా జీవించటానికి ప్రయత్నించటము లేదు. తెల్లవారి యోగము, మధ్యాహ్నము భోగము, రాత్రి రోగము. యోగ భోగ రోగములతో కూడినవాడు సమత్వస్వరూపుడు ఎట్లా అవుతాడు. సమ చిత్తుడు ఎట్లా కాగలడు. కనుకనే దినమనేది సూర్యుని యొక్క అభివృద్ధి చేతను, సూర్యుని యొక్క మార్పు చేతను, భూమి తిరగటం చేతను ప్రాతః కాలము, మధ్యాహ్న కాలము, సాయంకాలము అనే వ్యత్యాసములు కలుగుచున్నవే గాని సూర్యునిలో యిట్టి వ్యత్యాసములు కలగటం లేదు. మీరు విద్యార్థులకు తెలిసిన విషయమే సూర్యుడు భూమధ్యరేఖపైకి వచ్చినప్పుడు పగలు ప్రారంభమవుతున్నాదని, సూర్యుడు భూమధ్యరేఖకు క్రిందికి పోయినప్పుడు రాత్రి ప్రారంభమైనదని ఇక్కడ సూర్యోదయ సూర్యాస్తమయములు యేమాత్రమును లేవు. సూర్యునకు అస్తమయమని లేక ఉదయమని యేమాత్రము బోధము లేదు. ఇవన్నియు భగవత్ శాసనము లోపల ఎన్నోవిధములైన పవిత్రతను గురించి, దేశ కళ్యాణమును, లోక క్షేమాన్ని ఆశించే భగవంతుడు సృష్టిస్తూ వచ్చాడు. ఇట్టి భగవత్ సృష్టికి సంబంధించిన యీ ప్రకృతిని మనము యేదో కృత్రిమమైన గుణము చేతను, మనస్సు చేతను దీనిని అనేక రకములుగా మార్చుటకు ప్రయత్నము చేస్తున్నాము. ఇది కేవలము దేశమునకే ప్రమాదముగా రూపొందుతుంది. ఈ సైన్సు పిల్లలకు బాగా తెలుసును. మన యొక్క భూమండలానికి అతి సమీపములో వుండిన గ్రహము చంద్రుడు. 2 లక్షల 45 వేల మైళ్లలో వుంటున్నాడు యీ చంద్రుడు భూమికి. ఈ చంద్రుడు పౌర్ణిమ దినమున, అమావాస్యదినము కొన్ని డిగ్రీలు మాత్రమే కొంచెం భూమికి సమీపిస్తున్నారు. ఇలాంటి కొన్ని డిగ్రీలు

ములో ప్రవేశించి తన దాహమునకు తగిన వుపశాంతిని అందించలేదని కోపము చేత మర
ణించిన సర్పమును తెచ్చి ధ్యానములో వుండిన మహర్షి మెడలో చుట్టి వచ్చాడు. ఇది మ
హారాజు చేయవలసిన పని కాదు. కనుకనే యీ దృశ్యమును చూచి ఆమహర్షి కుమారుడై
న శృంగి శపించాడు. ఏడు దినముల లోపల యిదే సర్పము కాటుకు నీవు మరణింతువు
గాక అని. కానీ మహారాజు తన దోషమును గుర్తించుకున్న వాడు కనుక యీ ఏడు దిన
ముల లోపల నిరంతరము క్షణమైనా కూడను వ్యర్థము చేయక శేష జీవితాన్ని సార్ధక
ము గావించు కోవాలని సంకల్పించు కున్నాడు.

ఏనాడు మానవునియందు సత్సంకల్పము ఆవిర్భవిస్తుందో ఆనాడే
సర్వక్షేమములు కూడా తన చుట్టూ వచ్చి చేరిపోతాయి. వేలాది మంది మహర్షులు వచ్చి అందు
లో చేరి పోయారు. ఆసమయమునకే శుక మహర్షి కూడను చేరాడు. ఒక పవిత్రమైన పరిస్థి
తియందే వీరికూటమి ఏర్పడుతుంది. ఈ శుక మహర్షి బోధించిన భాగవతము యొక్క తత్వా
న్ని మహర్షులు వినటమే కాక పరీక్షిన్మహారాజు యేకోన్ముఖ చిత్తుడై, ఏకాగ్రచిత్తుడైపోయి దానిని
చక్కగా ఆనంద భాష్పములతో తాను ఆలకిస్తూ తన జీవితమును అంత్యము గావించు కున్నాడు
ప్రాణములు వదిలే పూర్వము పరీక్షిన్మహారాజు చెప్పాడు 'ఓ శృంగి మహానుభావా! నీవిచ్చినది
శాపము కాదు. గొప్ప వరప్రసాదము' అన్నాడు. కనుక మహర్షులు చెప్పిన కఠినమైన వాక్యములు కేవ
లము మానవులకు కళ్యాణ కరములైనవేగాని దానిని వారు గుర్తించటము లేదు. కేవలము
వాక్యమును మాత్రమే విశ్వసించి, దానిని మాత్రమే ఒక శాపముగా భావించి మహర్షులను దూషిం
చటానికి ప్రయత్నిస్తుంటారు. నిజముగా ఆశాపమే లేకుండిన పరీక్షిన్మహారాజు అంత్యము నందు
యీ పవిత్రమైన కాలాన్ని గడిపే వాడు కాదు.

ఇంక అగస్త్యమహర్షి దేవేంద్రుని కూడను గజమువై నీవు జీవింతు
వుగాక అని శపించాడు. అప్పుడు ఆగజమే అనేక విధములైన దేహబలము, బుద్ధిబలము
భుజబలము విశ్వసించి తాను మకరితో పోరాడటానికి ప్రయత్నం చేసింది. కట్టకడ
పటికి తన యొక్క బలహీనతను గుర్తించి దేహబలము దుర్బలము దైవబలమే నిజబల
ము అనే సత్యాన్ని గుర్తించి రావే ఈశ్వర కావవే వరద సంరక్షించు భద్రాత్మకా అని కేక
లు వేశాడు. అహంకారముతో వుండినంత వరకు కూడను మానవునకు గానీ, మృగము
లకు గానీ యే విధమైన విజ్ఞానము అతనిలో ఆవిర్భవించదు. కనుక యీ గజరాజు
అహంకారముతో వుండినంత వరకు అనేక విధములైన కష్టములకు గురి అయ్యాడు.
ఠావుల్ తప్పెన్, మూర్ఛ వచ్చె, తనువున్ డస్సెన్ శ్రమం బయ్యెడిన్ తన దేహము శమించి
పోయింది. మనస్సు యొక్క విజ్ఞానము పూర్తి మారిపోయింది. తన యొక్క జీవితము

511098612

అతని యొక్క డైరీలో ఒకటి రాసాడు. universe is a thought of God. అనగా యీ ప్రపంచము అంతా భగవంతుని యొక్క సంకల్పము. ఆ సంకల్పము నుండే వచ్చింది దీనిని తెలుసుకోటము యెవ్వరితరము కాదన్నాడు. కేవలము తెలుసుకోటానికి ప్రయత్నిస్తున్నాము. మన యొక్క మూర్ఖ బుద్ధితో ఎవరు సృష్టించినారో అతనికి అన్వులకిది గోచరము కాదు అని పూర్తి నిర్ణయము చేసుకున్నాడు ఆ సైంటిస్టు. వారి చిత్రలీల వారికే తెలుసు. కనుక యిట్టి సత్యాన్ని మానవుడు గుర్తించినప్పుడే తన వక్ర బుద్ధులను కొంతవరకును అదుపులో పెట్టుకోటానికి సాధ్యమవుతుంది. అహంకారమనేది వుండినంతవరకు ఎలాంటి మానవునికైనా ఏ మాత్రము ఆనందాన్ని అనుభవించలేడు. లోకములో అన్ని పదార్థములను సాధించవచ్చును. తాత్కాలికముగా ఆ పదార్థము మనకు సంయోగమైనప్పుడు మహా సంతోషాన్ని అనుభవిస్తాము. సంయోగమునకు వియోగము తప్పినది కాదు. వియోగము చేత మనము బాధలు పొందుతాము. ఒక పదార్థాన్ని మనము సాధించాలి, సాధించాలి అనేంత వరకు మహా బాధలు పొందుతాము. అది లభించిన తక్షణమే మనము కొంత ఆనందాన్ని అనుభవిస్తాము. తిరిగి ఆ సంపాదించినది పోయినప్పటికి బాధను పొందుతాము. సంపాదించుటకు పూర్వము దుఃఖమే. అది గతించిన తరువాత తిరిగి దుఃఖమే. సంతోష మెక్కడ వుంది. రెండు దుఃఖములకు మధ్య మాత్రమే వుంటున్నది.

ఈ జగత్తంతా ఎప్పుడు పుట్టింది. ఇది పుట్టింది అంటే పుట్టిన దానికి గిట్టింది అనేది వుంటుంది కదా. కనుక మనకు పుట్టటానికి పూర్వము జగత్తు లేదు. మనము గతించిన తరువాత యీ జగత్తు మనకు లేదు. ఈ పుట్టటానికి గిట్టటానికి మధ్యలో వచ్చి చేరినదే యీ జగత్తు. ఈ సత్యాన్ని మానసికముగా మనము గుర్తించినప్పుడే మాధవత్వాన్ని మనము పొందగలము. కనుక మనసంటే మాధవుడే. మాధవుడంటే మానవుడే. మానవుడంటే మనస్సు. కనుక యీ మూడింటి యొక్క యేకత్వాన్ని మనము గుర్తించినప్పుడే సమత్వమనేది ప్రాప్తిస్తుంది. అప్పుడే దివ్యత్వాన్ని చేరిపోతాము. కనుక యీ సమత్వాన్ని పొందటానికి మనము నిర్మలత్వాన్ని చేర్చుకోవాలి. నిర్మలత్వము కావాలంటే సమైక్యతను పొందాలి. కనుక యీ unity మనము అభివృద్ధి పరచుకున్నప్పుడే Divinity. ఈ సమత్వము చేత మనకు purity. Purity చేత unity. unity చేత Divinity. ఇదే మన యొక్క మార్గము. దీనికి అన్నింటియందును మనస్సు సమత్వముగా చేసుకోవాలి. అన్నింటికి మనము ప్రేమతత్వాన్ని పెంచుకోవాలి. అదే దైవము. LOVE is GOD. Live in LOVE

నేడి ఒక విధమైన దుర్భరమైన జీవితముగా రూపొందింది. అట్టి సమయములందే దైవము యొక్క యిది జ్ఞాపకము వస్తుంది. కష్టములే లేకుండిన సుఖములు యెవ్వరు కూడను ఆశించరు. కష్టములే సుఖాన్ని అందిస్తున్నాయి. A pleasure is an interval between two pains. రెండు బాధల మధ్యలోపలనే మానవునకు సంతోషము లభిస్తుంది. తెలుగులో కూడను అనేకమంది వాడుతూ వుంటారు యీ పదములు. సంకటము వస్తే వెంకటరమణా అని. అంతకు పూర్వము వెంకటరమణా పేరు యేమాత్రము స్మరించరు. సంకటమే ప్రారంభమవుతే అప్పుడు వెంకటరమణా అని రోదిస్తారు. కనుక కష్టసమయము నందు దుఃఖసమయము అందు, విచార సమయములందు, బాధల సమయములందే భగవంతుని అధికముగా స్మరించటానికి వీలవుతుంది. పరీక్షల సమయములో పిల్లలు భగవంతుని ఆశించినట్లుగా మరొక సమయములో ఆశించరు. కారణము తన యొక్క సమస్యలు తీర్చే నిమిత్తము భగవంతుని అనుగ్రహము అత్యవసరము. సీటు కావాలి అనేటప్పుడు ప్రార్థించే ప్రార్థనలు సీటు చిక్కిన తరువాత ఆప్రార్థనలు వుండవు. కనుక మానవుని యొక్క మనస్సు యీ వికల్పములతో కూడినది. ఈ శాపములు కూడను వారికి వరప్రసాదములుగానే రూపొందినాయి. నిజముగా ఆశాపములే లేకుండిన యోగరాజు యొక్క దృష్టి భగవంతునిపైన మరల్చేవాడు కాదు. మనదృష్టి యెట్టిదో సృష్టి అట్టిది. మన భావము యెట్టిదో మన ఫలిత మట్టిది. పిండి యెట్టిదో రొట్టె అట్టిది. తిండి యెట్టిదో త్రేపు అట్టిది. అంతే కానీ యీ సృష్టి నిర్ణయాల్లో ఎట్టి మార్పులు, బేధములు కలుగుటకు వీలుకాదు. కనుక మనము మంచిని చేసి మంచిని అనుభవించాలి. చెడ్డను చేసి మంచిని అనుభవించాలంటే యిది సాధ్యమయేది కాదు. చేదుకాయలు భుజించి మంచి గంధముతో కూడిన మామిడి పండ్ల వాసన రావాలంటె వస్తుందా? కనుక మనము యేది చేస్తామో దాని యొక్క రిజల్టుకు సిద్ధముగా వుంటుండాలి. కనుక దోషములు చేసే వున్నత స్థాయిలో వుండిన వ్యక్తులకు దోషరహితులను గావించాలనే వుద్దేశ్యముతో యీ మహనీయులు సంకల్పించుకున్న వాక్యములే శాపము రూపములో వచ్చాయి గానీ నిజముగా హృదయ పూర్వకముగా వారిని శిక్షించాలని యిచ్చినది కాదు. ప్రతి ఒక్కటి కూడను యీ శాస్త్రములు యీవిధమైన నిర్ణయాలను నిరూపిస్తూ మానవునకు అందిస్తూ వచ్చింది.

ఒకానొక సమయములో పీఠాధిపతులు కొన్ని నియమములు పెర్వరుస్తూ వచ్చారు. పదకొండవ శంకరాచార్యులుగా వుండిన ఉదయభాస్కర్‌కు తాను ధ్యాన నిష్ఠలో వుండిన సమయములో తన ద్వారము ముందు సిపాయి దండును పెట్టుకొని తస్మాత్ జాగ్రత, జాగ్రత, తస్మాత్ జాగ్రత జాగ్రత--- క్షణక్షణ మనకు యీ వాక్యములు వుచ్చరించే

నియమమును నియమించారు. ఒకనాడు యీ పదకొండవ శంకరాచార్యులు ధ్యానమునందు కూర్చొని ఆహాయెంత పెద్ద property, ఎంత పెద్ద దానికి నేను పీఠాధిపతిగా అయిపోయినాను, నా శిష్యులు ఎంతమంది. ఈ రకంగా స్మరించుకుంటూ వచ్చాడు ధ్యానములో. ఇది క్రమక్రమేణా అహంకార మార్గములో ప్రవేశింప జేసే సమయములో తస్మాత్ జాగ్రత జాగ్రత యీ watchman చెప్పే వాక్యములు హృదయానికి హత్తుకున్నాయి. తక్షణమే భ నాకు యీ భావములు వుండవలసినది కాదు అని తాను సరి చేసుకున్నాడు. మరొక శిష్యుడు వెనుక భాగము నుండి

మాతా నాస్తి పితా నాస్తి నాస్తి బంధు సహోదరః
అర్థం నాస్తి గృహం నాస్తి తస్మాత్ జాగ్రత జాగ్రత

అన్నాడు. మరొక శిష్యుడు

జన్మ దుఃఖమ్, జరా దుఃఖమ్, జాయా దుఃఖమ్ పునః పునః
అంత్యకాలే మహా దుఃఖమ్ తస్మాత్ జాగ్రత జాగ్రత.

అన్నాడు. యిలాంటి శాసనాలు మానవుని మనస్సును సక్రమమైన మార్గములో నుంచి మరల్చుటానికి యేర్పడినవనే సత్యాన్ని మనము చక్కగా గుర్తించాలి. ఈ పవిత్రమైన మార్గములే భగవంతుని సన్నిధి చేర్చే పెన్నిధి. ఇలాంటి ఉత్తమ మార్గములు మనము అవలంబించినప్పుడే వున్నత స్థాయిని మనము పొందగలము.

పాపము, శాసనము, శాస్త్రము, శాపము యీ నాలుగు ఎట్టివారికి అవసరము. రోగము నివారణగావించుకోవాలి అని ఆశించే మానవునికే ఔషధము పథ్యము. నాకు రోగము నివారణ కానక్కర లేదు. నేను యీ రోగము తోనే గతించి పోవాలని ఆశించే వానికి ఔషధము అక్కర లేదు. దానికి పథ్యము అవసరము లేదు. అదేవిధముగనే భవబంధముల నుంచి దూరముకావాలని ఆశించే మానవునికే యీ నాలుగు అత్యవసరము. ఈ బంధనలోనే వుండి యీ కూపమునందే మునిగి యీ కష్టములకు గురైపోయి నా అవస్థ ఏమైనా అయిపోనీ అని ఆశించు మానవునియొక్క పాపములు లేవు ఏ శాస్త్రము లేదు, ఏ శాసనము లేదు, ఏ శాపము లేదు. తన యొక్క మాటలే తనకు శాపము. ఏతా వాతా మనస్సు యొక్క ప్రభావ మంతయూ కూడను కేవలము యీ స్థూల సూక్ష్మ స్వరూపముల పైన ఆధారపడి వుండటము చేతనే మానవుడు యిన్ని విధములైన కష్టములకు గురౌతున్నాడు.

దేహము యిరువది నాలుగు తత్వములతో కూడి వుంటున్నది. ఐదు కర్మేంద్రియములు, ఐదు జ్ఞానేంద్రియములు, ఐదు ప్రాణములు, ఐదు కోశములు, మనసు, బుద్ధి, చిత్తము, అహంకారము యీ యిరువది నాలుగు తత్వములతో

511098611

కూడినదే దేహము. కనుకనే మహా బాధ్యత గలిగినది యీ దేహము. ఇంక సూక్ష్మమైన మనస్సు పదునాలుగు తత్త్వములతో మాత్రమే కూడి వుంటుంటాది. ఇక్కడ ఐదు జ్ఞానేంద్రియములు, పంచప్రాణములు, మనసు, బుద్ధి, చిత్తము, అహంకారము యీ పదునాలుగు తత్త్వములతో కూడినవి. దీనికి కర్మేంద్రియము లేమాత్రము లేవు. దీనికి పంచకోశములు యేమాత్రము లేవు. సంకల్పముల మయమే యీ మనస్సు యొక్క స్వరూపము అన్నారు. ఈ కారణ దేహమందు కేవలము వాసనలు మాత్రమే వుంటున్నాయి. ఇక్కడ రెండు మాత్రమే వుంటున్నాయి. మనస్సు, బుద్ధి. మాత్రమే వుంటున్నాయి. కర్మేంద్రియములు, జ్ఞానేంద్రియములు, పంచకోశములు, పంచప్రాణములు, మనస్సు యివంతా యేమాత్రము లేవు. ఈ బుద్ధి యొక్క తత్త్వముతో కూడి యీ మైండ్ ఏకమై పోయింది. ఇతర మహా కారణ స్వరూపమైనది కేవలము నిర్మలముగా, నిశ్చలముగా, నిర్గుణం, నిరంజనం, నికేతనం, సనాతనం నిత్య శుద్ధ బుద్ధ ముక్త నిర్మల స్వరూపిణం. దీనికి ఏ మాత్రము గుణములు లేవు. ఏవిధమైన చైతన్యము లేదు. సర్వత్ర వ్యాపించినది. అదే ఆత్మతత్త్వము. అదే పరబ్రహ్మ తత్త్వము. అదే పరమాత్మ తత్త్వము. దీనిని యేపేరు నైనా పెట్టి పిలవవచ్చు.

దీనినే స్థూల, సూక్ష్మ, కారణ, మహాకారణ స్వరూపములు గారూ పొందుతూ వచ్చాయి. స్థూలము యింద్రియములతో కూడినది మాత్రమే. సూక్ష్మము సంకల్పములతో కూడినది మాత్రమే. కారణము వాసనలతో కూడినది మాత్రమే. సర్వరహితమైన నిర్మల స్వరూపమే మహా కారణము. క్రమక్రమేణా యీగుణములు తగ్గిపోతున్నాయి యిరువదినాలుగునుండి, పదనాలుగుకు వచ్చాయి. పదునాలుగునుండి రెండుకు వచ్చాయి. రెండు నుండి జీరోకు వచ్చాయి. ఇంద్రియములు, భావములు అధికమయ్యేకొలది మనకు బంధన అధికమవుతూ వస్తుంది. అందుకోసమే యీ మనస్సును అరికట్టుకొనే మార్గము నకే ధ్యానము అని పేరు పెట్టారు. అనగా సంకల్పములు పెంచుకొనకుండా యీ ధ్యానములో యేకాగ్రతను గావించుకొన్నప్పుడు యీ సంకల్ప వికల్పకార్యకమైన మనస్సు దైవత్వముతో ఏకమై పోతుంది. సంకల్పములు అధికమయ్యేకొలది మానవునకు కేవలము దుఃఖమే తప్ప వానికి యేమాత్రమూ ఆనందము లభించదు. లోకములో గాలికి మహా వేగమన్నారు. కాని దాని కంటె ఎన్నో కోట్లరెట్లు వేగమైనదియీ మనస్సు. ఒక్కక్షణములో ముల్లోకాలను చుట్టి వస్తుంది. మహా శక్తి వంతమైనది. ఏది ముందు పోతుందో దానికంటె ముందుగానే పోయి మైండు వుంటుంటాది. కనుక యిట్టి మనస్సును మనము అరికట్టాలనుకుంటే ఒక్క మార్గము తప్ప అన్యమార్గము లేదు. హెడ్డింగ్‌టన్ అనే బ్రిటీషు సైంటిస్టు అన్నివిధాలా పరిశోధనలు సలిపి కట్టకడపటికి

అతని యొక్క డైరీలో ఒకటి రాసాడు. universe is a thought of God. అనగా యీ ప్రపంచము అంతా భగవంతుని యొక్క సంకల్పము. ఆ సంకల్పము నుండే వచ్చింది దీనిని తెలుసుకోటము యెవ్వరి తరము కాదన్నాడు. కేవలము తెలుసుకోటానికి ప్రయత్నిస్తున్నాము. మన యొక్క మూర్ఖ బుద్ధితో ఎవరు సృష్టించినారో అతనికి అన్నులకిది గోచరము కాదు అని పూర్తి నిర్ణయము చేసుకున్నాడు ఆ సైంటిస్టు. హరి చిత్రలీల హరికే తెలుసు. కనుక యిట్టి సత్యాన్ని మానవుడు గుర్తించినప్పుడే తన వక్ర బుద్ధులను కొంతవరకును అదుపులో పెట్టుకోటానికి సాధ్యమవుతుంది. అహంకారమనేది వుండినంతవరకు ఎలాంటి మానవునికైనా ఏ మాత్రము ఆనందాన్ని అనుభవించలేడు. లోకములో అన్ని పదార్థములను సాధించవచ్చును. తాత్కాలికముగా ఆ పదార్థము మనకు సంయోగమైనప్పుడు మహా సంతోషాన్ని అనుభవిస్తాము. సంయోగమునకు వియోగము తప్పినది కాదు. వియోగము చేత మనము బాధలు పొందుతాము. ఒక పదార్థాన్ని మనము సాధించాలి, సాధించాలి అనేంత వరకు మహా బాధలు పొందుతాము. అది లభించిన తక్షణమే మనము కొంత ఆనందాన్ని అనుభవిస్తాము. తిరిగి ఆ సంపాదించినది పోయినప్పటికి బాధను పొందుతాము. సంపాదించుటకు పూర్వము దుఃఖమే. అది గతించిన తరువాత తిరిగి దుఃఖమే. సంతోష మెక్కడ వుంది. రెండు దుఃఖములకు మధ్య మాత్రమే వుంటున్నది.

ఈ జగత్తంతా ఎప్పుడు పుట్టింది. ఇది పుట్టింది అంటే పుట్టిన దానికి గిట్టింది అనేది వుంటుంది కదా. కనుక మనకు పుట్టటానికి పూర్వము జగత్తు లేదు. మనము గతించిన తరువాత యీ జగత్తు మనకు లేదు. ఈ పుట్టటానికి గిట్టుటానికి మధ్యలో వచ్చి చేరినదే యీ జగత్తు. ఈ సత్యాన్ని మానసికముగా మనము గుర్తించినప్పుడే మాధవత్వాన్ని మనము పొందగలము. కనుక మనసంటే మాధవుడే. మాధవుడంటే మానవుడే. మానవుడంటే మనస్సే. కనుక యీ మూడింటి యొక్క యేకత్వాన్ని మనము గుర్తించినప్పుడే సమత్వమనేది ప్రాప్తిస్తుంది. అప్పుడే దివ్యత్వాన్ని చేరిపోతాము. కనుక యీ సమత్వాన్ని పొందటానికి మనము నిర్మలత్వాన్ని చేర్చుకోవాలి. నిర్మలత్వము కావాలంటే సమైక్యతను పొందాలి. కనుక యీ unity మనము అభివృద్ధి పరచుకున్నప్పుడే Divinity. ఈ సమత్వము చేత మనకు purity. Purity చేత unity. unity చేత Divinity. ఇదే మన యొక్క మార్గము. దీనికి అన్నింటియందును మనస్సు సమత్వముగా చేసుకోవాలి. అన్నింటికి మనము ప్రేమతత్వాన్ని పెంచుకోవాలి. అదే దైవము. LOVE is GOD. Live in LOVE